TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9000281049

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 269 | సోమవారం 21-09-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ మౌనిక | పేజీలు : 8 వెల 3 /-

## కాలుష్య కారకులే నిందలేయడమా?

### కర్బన ఉద్గారాల్లో అభివృద్ధి చెందిన దేశాలదే అధిక వాటా : మోదీ



దిల్లీ: భారత్‌తో పోల్చి చూసినప్పుడు.. అభివృద్ధి చెందిన దేశాలు వెలువరించే తలసరి కర్బన ఉద్గారాలు 6 రెట్లు ఎక్కువని, ప్రపంచ వేదికలపైనా దీనిని గట్టిగా చెబుతున్నామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అయినప్పటికీ వాతావరణ మార్పులకు వర్ధమాన దేశాలదే బాధ్యతన్నట్లు నిందిస్తుండటం అసమంజసమని అభిప్రాయపడ్డారు. పర్యావరణం, వాతావరణ మార్పులపై రెండ్రోజులపాటు జరిగే అంతర్జాతీయ సదస్సును శనివారం దిల్లీలో ఆయన ప్రారంభించారు.

2లో

- అభివృద్ధి చెందిన దేశాల తలసరి ఉద్గారాలు 6 రెట్లు ఎక్కువ
- భారత్ తలసరి ఉద్గారాల్లో స్వల్ప వాటా
- వర్ధమాన దేశాలను నిందించడం అసమంజసం: మోదీ
- పారిస్ ఒప్పంద లక్ష్యాలను గడువుకు ముందే భారత్

## విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌కు 'సర్' నోటీసులు



- జైశంకర్, భార్యకు ఈసీ 'సర్' నోటీసులు
- 2002 'సర్' వివరాలతో మ్యాపింగ్ కాకపోవడంతో నోటీసులు
- జైశంకర్ దంపతులకు న్యూదిల్లీలో ఓటు హక్కు
- జాన్ బ్రిట్టాస్ భార్య, కుమారుడికి'సర్' నోటీసులు
- గత రికార్డులతో పేరు సరిపోలక షెబాకు నోటీసు

2లో

## తేజస్‌లో ప్రయాణించిన భారత్, జపాన్ వాయుసేన చీఫ్‌లు..!



భారత్ కు చెందిన తేలికపాటి యుద్ధవిమానం తేజస్ లో జపాన్ ఎయిర్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్ అధిపతి జనరల్ టకెహిరో మొరిటా ప్రయాణించారు. ఆయనతో పాటు భారత వాయుసేన చీఫ్ అమర్ ప్రీత్ సింగ్ కూడా తేజస్‌లో ప్రయాణించారు. ఆదివారం ఉదయం భారత్–జపాన్ ద్వైపాక్షిక వాయుసేన సంయుక్త విన్యాసాలు వీర్ గార్డియన్–2026లో భాగంగా జోధ్‌పూర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి వీటిని నిర్వహించారు.

## హనుమంత వాహనంపై కోదండరాముని అలంకారంలో శ్రీమలయప్ప



2లో

### దళితుల అంగుళం భూమి కూడా

## ప్రభుత్వం తీసుకోదు

### దళితులకు, గిరిజనులకు భూములు పంచిన చరిత్ర కాంగ్రెస్‌ది ..

- దళితుల భూములకు సంపూర్ణ రక్షణ..
- ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- విషప్రచారాన్ని నమ్మొద్దు
- రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

దళితులు, గిరిజనుల భూములను లాక్కోవడం ప్రజా ప్రభుత్వ విధానం కాదని, వారి అంగుళం భూమిని కూడా ప్రభుత్వం తీసుకోదని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం దళితుల భూములకు సంపూర్ణ రక్షణగా నిలుస్తుందని, ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో రెండున్నర సంవత్సరాల క్రితం దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశీస్సులతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు.



## మద్యం కుంభకోణంపై జగన్ మాట్లాడరేం?: మంత్రి పార్థసారథి



2లో

## ఎల్‌నినోని సవాల్‌గా తీసుకుందాం:



అమరావతి: ఎల్‌నినో ప్రభావంతో రైతులకు నష్టం రాకుండా, ధరలు అదుపుతప్పకుండా ప్రభుత్వం ముందస్తు కార్యాచరణకు సిద్ధమైంది. ఎల్‌నినోను విపత్తుగా కాకుండా సవాల్‌గా ఎదుర్కొనేలా ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. రైతులను కాపాడటంతో పాటు నిత్యావసరాల ధరలు అదుపుతప్పకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. పేజి 2లో

## మీ ఆస్తులు..

### మా ఆస్తులపై విచారణకు సిద్ధమా?: హరీశ్‌రావు



2లో

## ఆ అసైన్డ్ భూములను ఎందుకు పంచలేదు: ఎంపీ చామల



2లో

## కొడంగల్ గడ్డపై నుంచి చెబుతున్నా.. తెలంగాణ బహుజనుల బాణాన్ని: కవిత



- కొడంగల్ నుంచి తెలంగాణ బహుజనుల బాణాన్ని: కవిత
- తాను యువజనుల యుద్ధ నినాదం అని వ్యాఖ్య
- అంబేడ్కర్, పూలే ఆత్మగౌరవ నినాదం అని పేర్కొన్నారు
- మహిళలు స్వతంత్రంగా రాజకీయాల్లో నిలబడగలరని నిరూపించేందుకు వచ్చానన్నారు
- తెలంగాణలో మాతృస్వామ్య వ్యవస్థ రావాలని వ్యాఖ్య

2లో

## విద్యా వ్యవస్థ రాజకీయాలకు దూరంగా ఉండాలి: మంత్రి లోకేశ్



2లో

## ఖైరతాబాద్ మహాగణపతి దర్శనానికి పోటెత్తిన భక్తులు

- ఖైరతాబాద్ మహాగణపతి దర్శనానికి భక్తుల పోటెత్తారు
- సెలవు కావడంతో భారీగా తరలివచ్చిన భక్తులు
- ఉదయం నుంచే అధిక రద్దీ





హైదరాబాద్: గణేశ్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం సెలవు దినం కావడంతో ఖైరతాబాద్ మహా గణపతిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. దీంతో ఖైరతాబాద్ సహా ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలు రద్దీగా మారాయి.

# సంపాదకీయం

## మతం మార్చి.. ఓటు బ్యాంకుగా తీర్చిదిద్ది!

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో చోటు చేసుకుంటున్న పరిణామాలను భారతీయ జనతా పార్టీ పెద్దలు ఇప్పటివరకు సీరియస్‌గా తీసుకోలేదు. క్రైస్తవంలోకి మారినవారు ఆయా రాష్ట్రాలలో ఓటు బ్యాంకుగా మారుతుండటంతో కేంద్ర పెద్దలు ఈ అంశంపై దృష్టి సారించారు. జోసెఫ్ విజయ్ అధికారంలోకి వచ్చిన తర్వాత తమిళనాడులో చర్చిలను కేంద్రంగా చేసుకుని రాజకీయాలు సాగుతున్నాయని, అధికారుల పోస్టింగులు కూడా చర్చిలలోనే నిర్ణయిస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల దక్షిణాదికి చెందిన ఒక కీలక నేత వద్ద వ్యాఖ్యానించినట్టు తెలిసింది.

ఉత్తరాది రాష్ట్రాలలో పార్టీకి తిరుగులేకపోయినప్పటికీ దక్షిణాది రాష్ట్రాలలో పార్టీ బలపడకపోవడానికి మత మార్పిడులు ప్రధాన కారణమని ఢిల్లీ పెద్దలుఅభిప్రాయపడుతున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో మత మార్పిడి అనేది ఒక ఉద్యమంలా సాగుతోంది. ఉమ్మడి ఏపీలో రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సైలెంట్‌గా మొదలైన మత మార్పిడి జగన్ రెడ్డి రాజకీయ అరంగేట్రం తర్వాత ఉద్యమంలా ఊపందుకుంది. రాజకీయాల్లో జగన్ రెడ్డి అరంగేట్రం చేసిన తర్వాతే క్రైస్తవులు బలమైన ఓటు బ్యాంకుగా మారిపోయారు.

తనను తాను క్రైస్తవుడిగా చెప్పుకొనే జగన్ రెడ్డి నిజానికి క్రైస్తవం స్వీకరించవలసిందిగా ఏ ఒక్కరినీ ప్రత్యక్షంగా కోరిన దాఖలాలు లేవు. అయితే ఆయన ఇటీవలి కాలంలో తన సంపాదనలో పది శాతాన్ని చర్చిల అభివృద్ధి పేరిట కేటాయిస్తున్నారని చెబుతున్నారు. అక్రమ సంపాదన, సక్రమ సంపాదన అన్న తేడా లేకుండా మొత్తం సంపాదనలో పది శాతం చర్చిలకు పంచడం మొదలుపెట్టారని నిన్నటి వరకు ఆయనతో సన్నిహితంగా మెలిగిన వాళ్లు చెబుతున్నారు.

ఈ పది శాతం నిధుల కేటాయింపు నిజమే అయితే ఆ నిధులతో మత మార్పిడులను ప్రోత్సహిస్తారని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వైసీపీలోని అగ్రవర్ణాలకు చెందిన వారు కూడా ఇటీవలి కాలంలో క్రైస్తవం వైపు ఆకర్షితులవుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. వైసీపీలోని ముఖ్య నాయకులు క్రైస్తవం వైపు ఆకర్షితులు కావడానికి కారణం లేకపోలేదు. జగన్ రెడ్డి ప్రత్యేకంగా కోరకపోయినా మెడలో శిలువ వేసుకొని ఆయనకు కనబడితే సంతోషిస్తారన్న ఉద్దేశంతో ఈ తరహా నేతలు క్రైస్తవులుగా మారిపోతున్నారట! మెడలో శిలువ వేసుకొని జగన్ దృష్టిలో పడితే ఎన్నికల్లో పార్టీ టికెట్ పొందడం, పదవులు దక్కించుకోవడం సులువవుతుందన్న అభిప్రాయంతో ఈ తరహా నాయకులు క్రైస్తవం స్వీకరిస్తున్నారని చెబుతున్నారు.

విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాల్లోని ఏజెన్సీ ప్రాంతాలు ఒకప్పుడు తెలుగుదేశం పార్టీకి కంచు కోటలుగా ఉండేవి. అయితే గత కొంత కాలంగా అక్కడ పరిస్థితులు మారిపోయాయి. ఏజెన్సీ ప్రాంతంలో మత మార్పిడులు భారీ స్థాయిలో జరిగాయి. గిరిజనులు పూజించే వన దేవతల స్థానంలో చర్చిలు వెలిశాయి. దాంతో ఇప్పుడు ఏజెన్సీ ప్రాంతంలో వైసీపీ బలంగా మారింది.

మత మార్పిడి అనేది ఏపీలో మాత్రమే కాదు.. తెలంగాణలో కూడా విస్తృతంగా జరుగుతోంది. గ్రామ దేవతలను ఆరాధించే తెలంగాణ ప్రజలు ఇప్పుడు చర్చిల బాట పడుతున్నారు. ఒకప్పుడు మెదక్, నిజామాబాద్, వరంగల్ వంటి కొన్ని ప్రాంతాల్లో మాత్రమే చర్చిలు ఉండేవి. ఇప్పుడు తెలంగాణలో ఏ మారుమూల ప్రాంతానికి వెళ్లినా చర్చిలు కనిపిస్తున్నాయి. ఏపీలో వలె తెలంగాణలో కూడా క్రైస్తవులసంఖ్య పెరిగి ఓటు బ్యాంకుగా ఏర్పడితే జగన్ తన పార్టీని తెలంగాణలోనూవిస్తరించే అవకాశం లేకపోలేదు. ఆంధ్రప్రదేశ్‌లో వలె తమిళనాడులో కూడా వేల సంఖ్యలో చర్చిలు ఉన్నాయి. జోసెఫ్ విజయ్ రాజకీయాల్లోకి వచ్చే వరకు క్రైస్తవులు డీఎంకేకు మద్దతుగానే ఉండేవారు. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. జోసెఫ్ విజయ్ అధికారంలోకి వచ్చిన వెంటనే దక్షిణాదిన క్రైస్తవ రాజ్యం ఏర్పాటుకు మార్గం సుగమం అయిందన్న ప్రచారం ఊపందుకుంది.

ఇక జోసెఫ్ విజయ్–జగన్ రెడ్డి మధ్య బంధం కూడా బలపడే అవకాశం ఉంది. జోసెఫ్ విజయ్ వద్ద ప్రస్తుతం కీలకంగా ఉన్న విష్ణు రెడ్డి, సుజయ్ రెడ్డి, వైఎస్ అనిల్ రెడ్డి.. జగన్‌కు సన్నిహితులు కావడం గమనార్హం. రాజకీయాలలో అవసరాల ముందు సిద్ధాంతాలు నిలబడవు. నిన్నటి వరకు డీఎంకేకు బీజేపీ బద్ధ శత్రువు. ఇప్పుడు ఉమ్మడి ప్రత్యర్థి ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్‌ను అడ్డుకోవడం కోసం ఈ రెండు పార్టీలూ చేతులు కలపబోతున్నాయి.

దక్షిణాది రాష్ట్రాలు.. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణలో మత మార్పిడులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కించిత్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారా? తనను కలుస్తున్న దక్షిణాది నాయకుల వద్ద ప్రధానమంత్రి ఈ విషయం ప్రస్తావించారా? ఈ ప్రశ్నలకు అవుననే సమాధానం లభిస్తోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో చాప కింద నీరులా క్రైస్తవంలోకి మత మార్పిడులు కొంత కాలంగా జరుగుతున్న విషయం విదితమే. జోసెఫ్ విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తమిళనాడు కూడా ఈ జాబితాలో చేరిందన్నది ప్రధానమంత్రి కార్యాలయానికి చేరిన తాజా సమాచారం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో చోటుచేసుకుంటున్న పరిణామాలను భారతీయ జనతా పార్టీ పెద్దలు ఇప్పటివరకు సీరియస్‌గా తీసుకోలేదు. ఇప్పుడు ఈ జాబితాలో తమిళనాడు కూడా చేరడం, క్రైస్తవంలోకి మారినవారు ఆయా రాష్ట్రాలలో ఓటు బ్యాంకుగా మారుతుండటంతో కేంద్ర పెద్దలు ఈ అంశంపై దృష్టి సారించారు. జోసెఫ్ విజయ్ అధికారంలోకి వచ్చిన తర్వాత తమిళనాడులో చర్చిలను కేంద్రంగా చేసుకుని రాజకీయాలు సాగుతున్నాయని, అధికారుల పోస్టింగులు కూడా చర్చిలలోనే నిర్ణయిస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల దక్షిణాదికి చెందిన ఒక కీలక నేత వద్ద వ్యాఖ్యానించినట్టు తెలిసింది. దక్షిణాది పరిణామాలతో వాటికన్ సిటీకి ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్టుగా తన దృష్టికి వచ్చిందని ప్రధాని ఈ సందర్భంగా అన్నట్టు తెలిసింది. ముఖ్యమంత్రులుగా ఉన్నవాళ్లు, గతంలో పనిచేసినవాళ్లు ఈ మత మార్పిడులను ప్రోత్సహిస్తున్నట్టు ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. ఈ ధోరణికి అడ్డుకట్ట వేయని పక్షంలో దక్షిణాదిని క్రైస్తవ రాజ్యంగా మార్చివేస్తారని బీజేపీ పెద్దలు భావిస్తున్నారట! ఉత్తరాది రాష్ట్రాలలో పార్టీకి తిరుగులేకపోయినప్పటికీ దక్షిణాది రాష్ట్రాలలో పార్టీ బలపడకపోవడానికి మత మార్పిడులు ప్రధాన కారణమని ఢిల్లీ పెద్దలు అభిప్రాయపడుతున్నారు. ఈశాన్య రాష్ట్రాలలో క్రైస్తవుల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ అక్కడ అధికారంలోకి రాగలిగాం కనుక దక్షిణాదిన జరుగుతున్న మత మార్పిడులు పార్టీ ఎదుగుదలకు అడ్డుకాబోవని ఇప్పటివరకు భావించారు. అయితే క్షేత్రస్థాయి పరిస్థితులను అధ్యయనం చేసిన తర్వాత బీజేపీ పెద్దలు తమ అభిప్రాయం మార్చుకున్నారు. దక్షిణాది రాష్ట్రాలలో క్రైస్తవంలోకి మత మార్పిడులు ఒక పథకం ప్రకారమే జరుగుతున్నాయని, ఇలా క్రైస్తవ మతం స్వీకరించిన వారంతా ఆయా రాష్ట్రాలకు చెందిన పార్టీలకు ఓటు బ్యాంకుగా మారుతున్నారని కేంద్ర పెద్దలు భావిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మత మార్పిడి

## కొడంగల్ గడ్డపై నుంచి చెబుతున్నా.. తెలంగాణ బహుజనుల బాణాన్ని: కవిత

మొదటి పేజీ తరువాయి

కొడంగల్: "కాంగ్రెస్ విడిచిన బాణమని బీఆర్ఎస్ వాళ్లు.. కేసీఆర్ వదిలిన బాణమని రేవంత్‌రెడ్డి అంటున్నారు. మరికొందరు తలకాయ లేనివాళ్లు.. భాజపా బాణమని మాట్లాడుతున్నారు. కొడంగల్ గడ్డపై నుంచి చెబుతున్నా.. అధికారానికి, విద్యకు దూరంగా ఉన్న తెలంగాణ బహుజనుల బాణాన్ని నేను. తెలంగాణ యువజనుల యుద్ధ నినాదాన్ని.. అంబేద్కర్ వాదాన్ని.. మహాత్మ జ్యోతిబా పులే ఆత్మగౌరవ నినాదాన్ని నేను. మీరు ధైర్యమిస్తే.. ఒక మహిళ ఎవరి మద్దతు లేకుండా రాజకీయంగా నిలబడుతుందని నిరూపించడానికే ఇక్కడికి వచ్చా" అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.

వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో ఏర్పాటు చేసిన పాంచజన్య సంకల్ప సభలో కవిత మాట్లాడారు. "దేశంలో పరిస్థితి ఎలా ఉందంటే.. మహిళలు మహారాణులు అంటారు. కానీ, వంటింట్లో గిన్నెల మీద మగవాళ్ల పేర్లే ఉంటాయి. 29 రాష్ట్రాలున్న ఈ దేశంలో ఒక్క రాష్ట్రానికి మాత్రమే మహిళ ముఖ్యమంత్రిగా ఉంది. చరిత్ర తిరగరాద్దామా? తెలంగాణలో మాతృస్వామ్య వ్యవస్థ తెచ్చుకుందామా? ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గట్టు, కేటీ దొడ్డి మండలాల్లో అక్షరాస్యత రేటు అఫ్ఘనిస్థాన్‌తో సమానంగా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి విద్యాశాఖ మంత్రిగా ఉన్నారు. ప్రజలకు ఏం సమాధానం చెబుతారు" అని కవిత ప్రశ్నించారు. అంతకు ముందు కార్యకర్తలతో భారీ ర్యాలీగా కొడంగల్ సభా స్థలికి చేరుకున్నారు.

## విద్యా వ్యవస్థ రాజకీయాలకు దూరంగా ఉండాలి: మంత్రి లోకేశ్

మొదటి పేజీ తరువాయి

కాకినాడ: విద్యా వ్యవస్థ రాజకీయాలకు దూరంగా ఉండాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు. విద్యతో సమాజంలో మార్పు తీసుకురావొచ్చని చెప్పారు. కాకినాడ జిల్లా ఆకుండి లక్ష్మీ స్మారక గోశాలలో ప్రముఖ ప్రవచనకర్త, ఏపీ ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన 'భారతీయం' కార్యక్రమంలో లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్య, ప్రభుత్వ పాఠశాలలు అంటే సీఎం చంద్రబాబుకు చాలా ఇష్టమని, గతంలో బాపట్లలో జరిగిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్‌కు సీఎం వచ్చారని గుర్తు చేశారు. నాడు పిల్లలకు పెట్టే భోజనమే సీఎంకు వడ్డిస్తే.. ఈ భోజనం క్వాంటిటీ సరిపోదు.. పెంచాలని చెప్పారని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఓర్పు, సహనం, నైతిక విలువలు చాలా అవసరమన్న లోకేశ్.. దేశం కోసం ఆలోచించాలని, త్యాగాలకు కూడా వెనకాడకూడదని చెప్పారు. విద్యార్థుల్లో దేశభక్తి, నైతిక విలువలు పెంపొందించే లక్ష్యంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## హనుమంత వాహనంపై కోదండరాముని అలంకారంలో శ్రీమలయప్ప

మొదటి పేజీ తరువాయి

తిరుమల: సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన ఆదివారం ఉదయం శ్రీమలయప్పస్వామివారు కోదండరాముని అలంకారంలో హనుమంత వాహనంపై భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. వాహనం ముందు గజరాజులు గంభీరంగా నడుస్తుండగా, భక్తజన బృందాల భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష, మంగళవాయిద్యాల నడుమ హనుమంత వాహనసేవ భక్తి పారవశ్యంతో వైభవంగా సాగింది. విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పిస్తూ 'గోవిందా... గోవిందా...' అంటూ స్వామివారిని దర్శించుకున్నారు.

## మద్యం కుంభకోణంపై జగన్ మాట్లాడరేం?: మంత్రి పార్థసారథి

మొదటి పేజీ తరువాయి

అమరావతి: సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన వైకాపా.. ఆ తర్వాత ఎలాంటి పాలసీ తెచ్చిందో అందరికీ తెలుసని ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో వైకాపా నేతలు వ్యవస్థలన్నింటినీ తమకు అనుకూలంగా మార్చుకున్నారని విమర్శించారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్థసారథి మాట్లాడారు.

"గత ప్రభుత్వం తెచ్చిన మద్యం బ్రాండ్ల కారణంగా 30వేల మంది మహిళల తాళిబొట్లు తెగిపోయాయి. మద్యం కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ జగన్‌మోహన్‌రెడ్డే. దానిపై ఆయన ఎందుకు మాట్లాడటం లేదు?వైకాపా, జగన్ దృష్టిలో డీఎస్సీ అంటే డ్రగ్స్, శాండ్, చీప్ లిక్కర్. మెగా డీఎస్సీ ద్వారా 16,500 టీచర్ ఉద్యోగాలు భర్తీ చేస్తే అసత్య ప్రచారం చేస్తున్నారు. ఎలాంటి అక్రమాలు జరగకపోయినా వైకాపా, సాక్షి మీడియా దుష్ప్రచారం కొనసాగిస్తున్నాయి. డీఎస్సీపై వైకాపా ఆరోపణలు చేస్తే అధికారులు వివరణ ఇచ్చారు" అని పార్థసారథి అన్నారు.

## ఆ అసైన్డ్ భూములను ఎందుకు పంచలేదు: ఎంపీ చామల

హైదరాబాద్: నిజాం ఆస్తుల కంటే మాజీ సీఎం కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎక్కువని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఆ ఆస్తులన్నీ ఎలా వచ్చాయని ప్రశ్నించారు. మూడోరోజు క్షేత్రస్థాయి భూముల పరిశీలనలో భాగంగా నగరంలోని అజీజ్‌నగర్‌లో ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పర్యటించారు. అనంతరం చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.

"ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతోనే ఈ భూముల పరిశీలనకు వచ్చాం. కేటీఆర్‌కు 2009లో లేని ఆస్తులు ఇప్పుడెలా వచ్చాయి?హరీశ్‌రావుకు ఉద్యమ సమయంలో లేని ఫామ్‌హౌస్ ఇప్పుడు ఎలా వచ్చింది?కేసీఆర్ ఫామ్‌హౌస్ పక్కన ఉన్న 300 ఎకరాల అసైన్డ్ భూములను దళితులకు ఎందుకు పంచలేదు?ఆ భూమిని కబ్జా చేయాలని కేసీఆర్ చూశారు" అని చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు.

## కాలుష్య కారకులే నిందలేయడమా?

మొదటి పేజీ తరువాయి

"ప్రపంచంలో తలసరి కర్బన ఉద్గారాల్లో భారత్ వాటా చాలా స్వల్పమనేది చారిత్రక సత్యం. పారిస్ ఒప్పందం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువుకంటే ముందే చేరుకున్న జీ 20 దేశం భారత్ మాత్రమే" అని మోదీ వివరించారు.

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ.. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ అనేవి కలిసి సామరస్యంగా ఎలా ముందుకు వెళ్లగలవనేదే ఇప్పుడు దేశంలో న్యాయస్థానాల ముందున్న ప్రశ్న అని చెప్పారు. పర్యావరణ న్యాయాన్ని కాపాడేందుకు సుప్రీంకోర్టు మర్రిచెట్టులా నిలుస్తోందన్నారు.

### స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో యువతకు ఉద్యోగావకాశాలు: మోదీ

యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచడానికి ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నిస్తోందని ప్రధాని మోదీ చెప్పారు. వివిధ దేశాలతో కుదుర్చుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు, నైపుణ్య కార్యక్రమాలు, రూ.లక్ష కోట్ల ఉపాధి ప్రోత్సాహక పథకాలవల్ల 2 కోట్ల మంది యువతీయువకులు సంఘటిత కార్మికశక్తిగా మారనున్నారని వివరించారు. శనివారం దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో నిర్వహించిన 20వ రోజ్‌గార్ మేళాలో 51వేలకుపైగా నియామక పత్రాలను పంపిణీ చేశారు. వారిని ఉద్దేశించి మోదీ వర్చువల్‌గా ప్రసంగించారు.

## విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌కు 'సర్' నోటీసులు

మొదటి పేజీ తరువాయి

ఢిల్లీ: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా పలువురు ప్రముఖులకు ఎన్నికల సంఘం నోటీసులిస్తోంది. ఇప్పటికే ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, ఆయన కుటుంబ సభ్యులకు నోటీసులివ్వడంపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర దుమారం రేగిన సంగతి తెలిసిందే. తాజాగా విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌తోపాటు (గా జీుఅంష్టుఅఝీ) ఆయన భార్య క్యోకో జైశంకర్‌కు ఈసీ నోటీసులు జారీ చేసింది. 'అన్‌మ్యాప్‌డ్ విత్ లాస్ట్ ఎస్ఐఆర్' కింద ఈ నోటీసులు జారీ అయ్యాయి. వారి ప్రస్తుత వివరాలను ఎస్ఐఆర్–2002 వివరాలతో మ్యాపింగ్ చేయకపోవడంతోనే నోటీసులు జారీ చేసినట్లు ఈసీ వెల్లడించింది. జైశంకర్, ఆయన భార్యకు న్యూఢిల్లీ అసెంబ్లీ పరిధిలోని సుందర్‌బాగ్‌లో ఓటు హక్కు ఉంది.

85 ఏళ్ల వయసులో ఎంఏ.. పీహెచ్‌డీకీ రెడీ!

మరోవైపు సీపీఎం ఎంపీ జాన్ బ్రిట్టాస్ భార్య షెబా బ్రిట్టాస్, కుమారుడు ఆనంద్‌కు కూడా 'సర్' నోటీసులు అందాయి. గత రికార్డులతో షెబా పేరు సరిపోలకపోవడంతో ఆమెకు, ఆనంద్‌కు నోటీసులు జారీ అయ్యాయి. ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఆయన భార్య సునీతా ద్వివేదికి కూడా 'అన్‌మ్యాప్‌డ్ విత్ లాస్ట్ ఎస్ఐఆర్' కింద నోటీసులిచ్చినట్లు తెలుస్తోంది.

## తేజస్‌లో ప్రయాణించిన భారత్, జపాన్ వాయుసేన చీఫ్‌లు..!

మొదటి పేజీ తరువాయి

తొలుత వాయుసేన స్థావరానికి వచ్చిన వీరు తమకు కేటాయించిన తేజస్ విమానాల వద్దకు చేరుకొన్నారు. భారత పైలట్‌తో కలిసి జపాన్ వాయుసేన అధిపతి విమానం నడపగా.. ఐఏఎఫ్ చీఫ్ స్వయంగా మరో తేజస్ విమానాన్ని నడిపారు. ఈ విన్యాసాల్లో భారత్–జపాన్ యుద్ధ వ్యూహాలను కూడా పంచుకొన్నాయి.

ఈ విన్యాసాల్లో భారత్ సుఖోయ్–30 ఎంకేఐ, రఫేల్ ఫైటర్‌జెట్, ఎల్‌సీఏ తేజస్ విమానాలు భారత్ నుంచి పాల్గొనగా.. జేఏఎస్‌డీఎఫ్ నుంచి ఎఫ్–2ఏ ఫైటర్ జెట్ పాల్గొంది.

## ఎల్‌నినోని సవాల్‌గా తీసుకుందాం:

మొదటి పేజీ తరువాయి

బియ్యం, ఉల్లి, పామాయిల్, కందిపప్పు ధరలను నియంత్రించాలని సూచించారు.రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో పరిస్థితులపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే సిద్ధం చేసిన యాక్షన్ ప్లాన్ ప్రకారం ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం రైతులపైనే కాకుండా అన్ని వ్యవస్థలపై ఉంటుందని స్పష్టం చేశారు. విపత్తుల సమయంలో వాటి ప్రభావం ప్రజలపై పడకుండా చూడటం ప్రభుత్వాల బాధ్యత అన్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు, వినియోగదారులు ఇబ్బంది పడే పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు. ఖరీఫ్ సాగు పరిస్థితులపై సమీక్ష సందర్భంగా రాష్ట్రంలో వర్షపాతం లోటును సీఎం ప్రస్తావించారు. రాష్ట్రవ్యాప్తంగా 50.7 శాతం లోటు వర్షపాతం నమోదైందని తెలిపారు. ప్రకాశం, అన్నమయ్య, సత్యసాయి జిల్లాల్లో అత్యధిక లోటు ఉందని వెల్లడించారు. ఖరీఫ్‌లో 30.84 లక్షల హెక్టార్లలో సాగు జరగాల్సి ఉండగా 79 శాతం భూముల్లోనే సాగు పనులు ప్రారంభమయ్యాయని వివరించారు. పప్పుధాన్యాల సాగు మెరుగ్గా ఉన్నప్పటికీ నూనెగింజల సాగు తక్కువగా ఉందన్నారు. కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో పంటలపై ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉందని తెలిపారు. ఇప్పటికే సిద్ధం చేసిన కంటింజెన్సీ ప్లాన్‌ను పరిస్థితులకు అనుగుణంగా సమర్థంగా అమలు చేయాలని ఆదేశించారు.

## మీ ఆస్తులు..

### మా ఆస్తులపై విచారణకు సిద్ధమా?: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

మోటకొండూరు: కాంగ్రెస్ పాలన వల్ల ఎవరికీ లాభం లేదని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2,500 చొప్పున ఇస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఎవరికైనా ఇచ్చారా? 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు.. ఇచ్చారా?" అని ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా ఆపేశారని విమర్శించారు. యాదాద్రి జిల్లా మోటకొండూరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

రేవంత్‌రెడ్డికి, వారి కుటుంబ సభ్యులు, సన్నిహితులకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప.. సాధారణ యువతకు లబ్ధి చేకూరలేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్క కాల్వ కూడా తవ్వలేదని ఆక్షేపించారు. " కాంగ్రెస్ నేతలు చేస్తున్న భూ కబ్జాపై మాట్లాడినందుకే మాపై దాడి చేశారు. మీ ఆస్తులు, మా ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా? ఇక్కడ యాత్రలు చేయడం కాదు.. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ఎంపీలు దిల్లీలో కొట్లాడాలి. మీ యాత్రలు రేవంత్‌రెడ్డి ఇంటికి చేయండి" అని హరీశ్‌రావు అన్నారు.కాంగ్రెస్ నేతలు ప్రైవేటు ఆస్తులపై దాడులు చేస్తున్నారని బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ విమర్శించారు. తెలంగాణలో పోలీసు వ్యవస్థ బతికే ఉందా?అని ప్రశ్నించారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు భూముల పరిశీలనకు వెళ్లడంపై ఆయన మండిపడ్డారు. దాడులు చేస్తామన్నవారిని బందోబస్తుతో పంపిస్తున్నారని, తాము నిరసన చేస్తామంటే

## దళితుల అంగుళం భూమి కూడా ప్రభుత్వం తీసుకోదు

మొదటి పేజీ తరువాయి

సామాజిక న్యాయం, పేదల సంక్షేమం, అణగారిన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీ పాలనలో ఎప్పుడూ ప్రధాన ప్రాధాన్యతలుగా ఉన్నాయని తెలిపారు. దేశంలో, రాష్టం లో పేదలు, దళితులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని గుర్తు చేశారు.

భూ సంస్కరణలు, భూ పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా భూమిలేని దళితులకు భూములు ఇచ్చి ఆ భూమిపై హక్కు కల్పించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాలకు ఉందన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఇందిరమ్మ ప్రభుత్వ హయాంలో దళితులకు సుమారు 25 లక్షల ఎకరాల భూముల పంపిణీ, అలాగే పోడు భూముల విషయంలో గిరిజనులకు సుమారు 2 లక్షల ఎకరాలపై హక్కులు కల్పించిన ఘనత కూడా కాంగ్రెస్‌దేనని తెలిపారు.

భూమిలేని వారికి భూమి, హక్కులు లేని వారికి హక్కులు కల్పించడమే కాంగ్రెస్ విధానం అని స్పష్టం చేశారు.

దళిత, గిరిజనుల భూ హక్కులను కాపాడుతూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భరోసా ఇచ్చారు. అధికారంలోకి వస్తే దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించిన దొరవారి మాటలు నమ్మకూడదని విజ్ఞప్తి చేశారు.

రెవెన్యూ శాఖ మంత్రిగా, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తరఫున దళిత కుటుంబాలకు తాను స్పష్టమైన హామీ ఇస్తున్నానని "మీ అంగుళం భూమి కూడా ప్రభుత్వం లాక్కోదు. మీ భూమిని తీసుకునే ఆలోచన కూడా ఈ ప్రభుత్వానికి లేదు. మీ భూముల విషయంలో మీరు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదు. ప్రజా ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది" అని ఆయన అన్నారు. భూములకు సంబంధించిన రికార్డుల పరిశీలన, సర్వేలు, భూ సమస్యల పరిష్కారం వంటి ప్రక్రియలను ప్రజల భూములను లాక్కోవడానికి చేస్తున్న చర్యలుగా చూడటం సరికాదని మంత్రి అన్నారు. భూములపై ప్రజలకు ఉన్న హక్కులను స్పష్టంగా నమోదు చేయడం, భూ వివాదాలను పరిష్కరించడం, భూ హక్కులకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. దళితుల భూముల విషయంలో కొంతమంది దొరలు కావాలనే భయాందోళనలు సృష్టిస్తూ విషప్రచారం చేస్తున్నారని, తమ స్వార్థ ప్రయోజనాల కోసం దళితులను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "ఎవరో ఏదో చెప్పారని భయపడాల్సిన అవసరం లేదు. మీ భూముల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన భరోసా ఇస్తోంది. వాస్తవాలను తెలుసుకోకుండా ఎలాంటి విషప్రచారాన్ని నమ్మవద్దు. " అని మంత్రి పేర్కొన్నారు. దళితులను రెచ్చగొట్టి వారి భూముల పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని చూసే ప్రయత్నాలను అర్థం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్య చట్టబద్ధంగా,

# మంగళ పల్లె లో వ్యక్తిగత కక్షలతోనే ఇందిరమ్మ ఇల్లు రాకుండా చేస్తున్నారని బాధితుడి ఆవేదన

- కమిటీ సభ్యుల తప్పుడు నివేదికలతో అర్హుల జాబితా మార్పు?
- రాత్రికి రాత్రే అక్రమ తీర్మానాలతో లబ్ధిదారుల పక్కదారి
- విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పందించి న్యాయం చేయాలంటున్నా బాధితుడు
- బాధితుడు కోటగల్ల దివాకర్ మీడియాతో ఆవేదన



కొనరావుపేట మండలం / సెప్టెంబర్ 20 ప్రజాదివాస్

కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న పెంకుటిల్లే ఆ పేద కుటుంబం దయనీయ స్థితికి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తోంది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మొదటి విడతలోనే ఇల్లు మంజూరైనా, స్థానిక నాయకుల వ్యక్తిగత కక్షల వల్ల ఆ నిరుపేద కుటుంబానికి సొంతింటి కల నెరవేరకుండా పోయింది. మంగళపల్లి గ్రామ కమిటీ సభ్యుల తప్పుడు నివేదికలు, రాత్రికి రాత్రే చేసిన అక్రమ తీర్మానాల వల్ల అర్హుడైన తనకు తీవ్ర అన్యాయం జరిగిందని బాధితుడు కన్నీటిపర్యంతమవుతున్నాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన కోటగల్ల దివాకర్, తన భార్య శిరీష పేరు మీద ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నారు. శిథిలావస్థకు చేరిన పెంకుటింట్లో నివాసముంటున్న వీరి దయనీయ పరిస్థితిని పరిశీలించిన గ్రామ స్థాయి కమిటీ, ఆరంభంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపింది. దాంతో అధికారుల పరిశీలన అనంతరం మొదటి విడత లబ్ధిదారుల జాబితాలోనే వీరి కుటుంబానికి ఇల్లు మంజూరైంది.అయితే, గ్రామ ఇందిరమ్మ కమిటీలో ప్రెసిడెంట్‌తో పాటు సభ్యులుగా ఉన్న కొందరు వ్యక్తులు తమపై ఉన్న పాత వ్యక్తిగత కక్షలను మనసులో ఉంచుకుని కుట్రపూరితంగా వ్యవహరించారని దివాకర్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన కమిటీ సభ్యులు కక్ష సాధింపు ధోరణితో నిబంధనలకు విరుద్ధంగా రాత్రికి రాత్రే మరో తప్పుడు తీర్మానాన్ని సృష్టించి అధికారులకు పంపారని ధ్వజమెత్తారు. తద్వారా అర్హుడైన తన పేరును జాబితా నుంచి తొలగించి, గ్రామంలో ఎకరాల భూములు, పక్కా ఇళు ఉన్న అనర్హుల పేర్లను జాబితాలోకి చేర్చి ఇళ్లను కేటాయించారని వాపోయారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో గ్రామ పంచాయతీ కార్యదర్శి లేదా సంబంధిత అధికారులు నేరుగా ఇంటికి వచ్చి లబ్ధిదారుడి ఆధార్, రేషన్ కార్డ్, ప్రస్తుత ఇంటి పరిస్థితిని తనిఖీ చేయాల్సి (ఎల్ 1 పరిశీలన) ఉన్నప్పటికీ, ఆ అధికారుల ప్రక్రియను పూర్తిగా బేఖాతరు చేశారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించకుండా, స్థానిక కమిటీ సభ్యులు పంపిన తప్పుడు నివేదిక ఆధారంగానే అర్హుల జాబితాను మార్చేశారని తెలిపారు.వ్యక్తిగత కక్షలతో తనకు జరిగిన ఈ అన్యాయంపై వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో పాటు సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపించాలని బాధితుడు వేడుకున్నాడు. మొదటి విడత జాబితా ప్రకారం తనకు రావాల్సిన ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసి, ఇల్లు నిర్మించుకునేందుకు తగిన చర్యలు తీసుకుని తమ నిరుపేద కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు.

# నేతన్నలకు అండగా రేవంత్ రెడ్డి సర్కారు

- సీఎం సభను విజయవంతం చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 20 ప్రజాదివాస్

నేతన్నలకు అండగా రేవంత్ రెడ్డి సర్కారు అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు...ఆదివారం సిరిసిల్ల చేనేత వస్త్ర వ్యాపార సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కార్యవర్గ సభ్యులకు శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ సిరిసిల్ల చేనేత రంగానికి, నేతన్నలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని అన్నారు. చేనేత వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటూ, నేతన్నలకు చేతినిండా పని కల్పించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.గతంలో సిరిసిల్ల నియోజకవర్గం నుంచి పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన పలువురికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించిందని గుర్తు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు..రైతు రుణమాఫీ తరహాలోనే నేతన్నల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించిందని ఆది శ్రీనివాస్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం సుమారు రూ.49 కోట్ల మేర నేతన్నల రుణాలను మాఫీ చేసిందని పేర్కొన్నారు. నేతన్నలకు నిరంతరం ఉపాధి లభించేలా, చేనేత రంగం తిరిగి బలోపేతం అయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.గత ప్రభుత్వ హయాంలో చేనేత రంగానికి సంబంధించిన విద్యుత్ బకాయిల సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చినా, ఆచరణలో నేతన్నలకు ఇబ్బందులు ఎదురయ్యాయని విమర్శించారు. ప్రభుత్వం జీవో జారీ చేసిన తర్వాత కూడా కొంతకాలం విద్యుత్ సంస్థల పరిధిలో నేతన్నలు సమస్యలు ఎదుర్కొన్నారని తెలిపారు.నేతన్నల విద్యుత్ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ఆది శ్రీనివాస్ అన్నారు. విద్యుత్ సంస్థ ఎన్‌పీడీసీఎల్ పరిధిలోకి వచ్చిన 48 గంటల్లోనే నేతన్నలు కోరిన 25 హెచ్‌పీ విద్యుత్ కనెక్షన్లలో మార్పు చేయడం జరిగిందని తెలిపారు. నేతన్నల నుంచి వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు తక్కువ ధరలకు విద్యుత్ స్తంభాలు అందించే చర్యలు కూడా కొనసాగుతున్నాయని వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిరిసిల్ల కలెక్టర్ చౌరస్తా వద్ద నేతన్నల జీవన విధానాన్ని ప్రతిబింబించేలా 'జోట నాడే' స్టాచ్యూ ఏర్పాటు చేసిన విషయాన్ని ఆది శ్రీనివాస్ గుర్తు చేశారు. సిరిసిల్లకు చేనేత రంగం, నేతన్నల జీవితం ఎంతగా ముడిపడి ఉందో ప్రతిబింబించేలా ఈ





ఏర్పాటు జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నేతన్నల సంక్షేమం, చేనేత పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అవసరమైన సహకారం అందిస్తూ, వ్యాపారులు, కార్మికులు, నేతన్నల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ నెలాఖరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరగనున్న సభను విజయవంతం చేయాలని ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ముఖ్యంగా చేనేత రంగానికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని ప్రజలకు వివరించాలని కోరారు..

# గూడెం గ్రామంలో 100 మందికి అన్నప్రసాద వితరణ

సేవతో ముందుకు సాగిన SJWHRC మండల చైర్మన్ చిలుక శారద

ముస్తాబాద్ మండలం / సెప్టెంబర్ 20 ప్రజాదివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలోని అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌లో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (రాజీఔ=జ) ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపకులు, నేషనల్ చైర్మన్, ప్రముఖ హైకోర్టు న్యాయవాది డా. కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి ఎండి. సాదిక్ అలీ సూచనలతో, రాజన్న సిరిసిల్ల మండల చైర్మన్ చిలుక శారద నేతృత్వంలో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌లోని వయోవృద్ధులు, సంరక్షకులు, సిబ్బంది కలిపి దాదాపు 100 మందికి





అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులతో చిలుక శారద ఆప్యాయంగా మాట్లాడి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ.. "సేవకు హోదా అవసరం లేదు, స్పందించే హృదయం ఉంటే చాలు" అని పేర్కొన్నారు. మానవ హక్కులు అంటే కేవలం అన్యాయం జరిగినప్పుడు ప్రశ్నించడం మాత్రమే కాదని, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం కూడా బాధ్యతేనని స్పష్టం చేశారు. సామాజిక న్యాయం, మానవ గౌరవం, సేవా భావం ప్రతి ఒక్కరికీ చేరాలన్నదే తమ సంస్థ ముఖ్య లక్ష్యమని తెలిపారు.భవిష్యత్తులో కూడా ప్రజలకు హక్కులపై అవగాహన కల్పించడంతో పాటు వృద్ధులు, మహిళలు, పిల్లలు, నిరుపేదలు మరియు బాధితులకు తమ వంతు సహాయం అందిస్తూ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని చెప్పారు. పదవుల కోసం కాకుండా, ప్రజల పక్షాన నిలిచే బాధ్యతతోనే ముందుకు సాగుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల మండల చైర్మన్ చిలుక శారదతో పాటు టౌన్ చైర్మన్ టి. సునీత, టౌన్ వైస్ చైర్మన్ వై. మమత, టౌన్ మైనార్టీ సెల్ ఎండి. ఇస్మాయిల్, అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ సిబ్బంది, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దుబాయ్‌లో తంగళ్లపల్లి వలసజీవి రవి మృతి

కేటీఆర్ చొరవతో స్వగ్రామానికి చేరిన మృతదేహం



తంగళ్లపల్లి మండలం / సెప్టెంబర్ 20 ప్రజాదివాస్

ఉపాధి కోసం దుబాయ్ వెళ్లి అనారోగ్యంతో మృతి చెందిన రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల కేంద్రంలోని వడ్డెర కాలనీకి చెందిన ఓల్లపు రవి మృతదేహం స్వగ్రామానికి చేరుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ప్రత్యేక చొరవ తీసుకుని దుబాయ్‌లోని భారత ఎంబసీ అధికారులతో సంప్రదింపులు జరిపి మృతదేహాన్ని తరలించేలా చర్యలు చేపట్టారు. కేటీఆర్ సహకారంతో రవి మృతదేహం ఆదివారం ఉదయం 10:30 గంటలకు తంగళ్లపల్లిలోని ఆయన నివాసానికి చేరుకుంది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకుని రవి పార్థివదేహానికి నివాళు లర్పించారు. శోకసంద్రంలో మునిగిపోయిన మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ముదిరాజులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో సముచిత స్థానం: సర్పంచ్ వంకాయల గౌతమి ప్రశాంత్

- నూతనంగా ఎన్నికైన సహకార సంఘం డైరెక్టర్‌కు కొండాపూర్‌లో ఘన సత్కారం

కొనరావుపేట మండలం / సెప్టెంబర్ 20 ప్రజాదివాస్






కొనరావుపేట మండల సహకార సంఘం డైరెక్టర్‌గా నూతనంగా నియమితులైన నేవూరి పుష్పలత దేవరాజుకు కొండాపూర్ గ్రామ ప్రజల తరఫున సర్పంచ్ వంకాయల గౌతమి ప్రశాంత్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం గ్రామ ముదిరాజ్ సంఘం ప్రాంగణంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన డైరెక్టర్‌ను సర్పంచ్ శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వంకాయల గౌతమి ప్రశాంత్ మాట్లాడుతూ.. వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక సహాయ సహకారాలతోనే పుష్పలత దేవరాజుకు ఈ బాధ్యత లభించిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ముదిరాజులకు సముచిత గౌరవం దక్కుతోందని, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో ముదిరాజ్ సామాజిక వర్గానికి పదవులలో పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు. ముదిరాజులకు తగిన గుర్తింపు ఇస్తున్నందుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. లభించిన పదవితో ప్రజలకు మరింత సేవా దృక్పథంతో అందుబాటులో ఉండాలని, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సర్పంచ్ ఆకాంక్షించారు. భవిష్యత్తులో పుష్పలత దేవరాజు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కొండాపూర్ గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తుమ్మల రామేష్, ఉపాధ్యక్షులు నేవూరి రాజేశం, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన డైరెక్టర్‌కు శు భాకాంక్షలు అందజేశారు.

# బద్ది పోచమ్మ వీధిలో భక్తిశ్రద్ధలతో అన్నప్రసాద వితరణ

'రాజన్న యూత్' ఆధ్వర్యంలో వేడుకలు.. పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, డీఎస్పీ

వేములవాడ / సెప్టెంబర్ 20 ప్రజాదివాస్



వేములవాడ పట్టణంలోని బద్ది పోచమ్మ వీధిలో 'రాజన్న యూత్' (ౖజ) ఆధ్వర్యంలో కొలువుదీరిన శ్రీ సిద్ధి బుద్ధి వినాయకుని సన్నిధిలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. గణేశ్ నవరాత్రోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా వేములవాడ పురపాలక సంఘం చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, స్థానిక కౌన్సిలర్ ఇప్పపూల అజయ్, డీఎస్పీ శ్రీనివాసులు హాజరయ్యారు. ముందుగా అతిథులు గణనాథుడికి వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, హారతులు సమర్పించారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను రాజన్న యూత్ ప్రతినిధులు, సభ్యులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.అనంతరం నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. స్థానికుల, భక్తుల సహకారంతోనే ఈ కార్యక్రమాన్ని ఇంత వైభవంగా విజయవంతం చేయగలిగామని తెలిపారు. అన్నప్రసాద మహోత్సవానికి ఆర్థిక, భౌతిక సహాయ సహకారాలు అందించిన దాతలకు, స్థానిక వీధి ప్రజలకు, పాల్గొన్న భక్తులకు రాజన్న యూత్ ప్రతినిధులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న యూత్ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గణపతి రెండవ వార్షికోత్సవం సందర్భంగా అన్న వితరణ కార్యక్రమం

# ముఖ్యఅతిథిగా విచ్చేసిన ట్రస్టు గౌరవ అధ్యక్షులు ఇప్పపూల మమత- అజయ్, వార్డ్ కౌన్సిలర్ తోటరాజు

వేములవాడ / సెప్టెంబర్ 20 ప్రజాదివాస్





వేములవాడలోని సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గణపతి రెండవ వార్షికోత్సవం సందర్భంగా భక్తులకు, కాలనీవాసులకు అన్న వితరణ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రస్టు గౌరవ అధ్యక్షులు ఇప్పపూల మమత- అజయ్, వార్డ్ కౌన్సిలర్ తోటరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొందిల మహేష్ హాజరయ్యారు వారి చేతుల మీదుగా భక్తులకు కాలనీవాసులకు అన్న ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఈ ఇప్పపూల మమత- అజయ్ మాట్లాడుతూ సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఎన్నో సేవలు చేసి ప్రజల ఆదరణ పొందిందని విరూ ఇలానే సేవలు చేస్తూ సమాజ సేవలో ముందుండాలని ఆ విఘ్నేశ్వరుని కోరుకున్నాని ఈ ట్రస్ట్ కూ మా సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. వార్డు కౌన్సిలర్ తోట రాజు మాట్లాడుతూ సాయి రూప ట్రస్ట్ సేవలు పేదలకు భరోసాగా ఉంటాయని అన్నదానాలు, దుప్పట్ల పంపిణీ, విద్యార్థుల కూ నోట్ బుక్స్ పెన్నులు, పేదలకు గొడుగుల పంపిణీ, రోగులకు పాలు, బ్రేడ్, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ వారి సేవలు చాటుకుంటున్నారు వీరికి మా సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. మేము పిలవగానే మా ట్రస్టు కూ హాజరై కార్యక్రమంలో పాల్గొన్నందుకు ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు ఏర్దండి రాజు -సరళ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి దూలం భూమేష్ గౌడ్, వాసాలా హరిప్రసాద్, గొట్టె నవీన్, అడిగొప్పుల విద్య శ్రీ, పాల్గొన్నారు.

# ఆదర్శ్ నగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ భూమి పూజ

**– ఆదర్శనగర్ కమిటీ అధ్యక్షుడు డిష్ ప్రకాష్**



ప్రజాదివాస్
ఆదర్శనగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు డిష్ ప్రకాష్,స్థానిక కౌన్సిలర్ భుపెందర్,కాలనీ వాసులు సౌడ రవి ,బాలరాజు,గోపి,శ్రవణ్, ప్రవీణ్,శ్యామ్,అనిల్,అరుణ్ రాజు,వేణు,శరత్, జెస్సు దత్తాద్రి పాల్గొన్నారు.

# ఆర్మూర్ అశోక్ నగర్‌లో ఇండియన్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం





ప్రజాదివాస్
ఆర్మూర్ పట్టణం లో ని అశోక్ నగర్‌లో ఇండియన్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సేవా భావంతో అన్నదానం నిర్వహించడం ఎంతో సంతృప్తినిచ్చే విషయమని, భవిష్యత్తులో కూడా సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని తెలిపారు.
ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఇండియన్ యూత్ క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ దత్తాత్రేయ లక్ష్మీనారాయణ మందిరంలో ఘనంగా చక్రిభజన నిర్వహించిన భక్తులు

**– ఆర్మూర్ ఎస్ ఎస్ కే సమాజ్ అధ్యక్షుడు గటడి ఆనంద్ సీనియర్ (న్యాయవాది)**



ప్రజాదివాస్
శ్రీ దత్తాత్రేయ లక్ష్మీనారాయణ ఆలయంలో చక్రిభజన నిర్వహించిన భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పూజలు నిర్వహిస్తున్నారు. చక్రిభజన నిర్వహిస్తున్న భజన మండలి సహకారంతో రాత్రి 9 గంటల నుండి రాత్రి 12 గంటల 30 నిమిషాల వరకు చక్రిభజన నిర్వహిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి గణపతి వినాయకుడు నీ దర్శించుకుని ఈ చక్రిభజన కార్యక్రమంలో ఎస్ ఎస్ కే సమాజ్ కార్యదర్శులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సూళ్లూరుపేట శివాలయంలో కలకలం

**- వివాదాస్పదమైన పరమత వివాహం**
**- చైర్మన్ వైఖరిపై తీవ్ర నిరసనలు**

ప్రజాదివాస్
తిరుపతి జిల్లా సూళ్లూరుపేట, ప్రసిద్ధ సూళ్లూరుపేట శివాలయంలో ఇటీవల చోటుచేసుకున్న ఓ ఘటన స్థానికంగా తీవ్ర దుమారాన్ని రేపుతోంది. ఆలయ ప్రాంగణంలో నిబంధనలకు విరుద్ధంగా పరమత క్రైస్తవ వివాహం జరుగుతుండటాన్ని గమనించిన భక్తులు, హిందూ బంధువులు సమయస్ఫూర్తితో వ్యవహరించి అడ్డుకున్నారు. పవిత్రమైన దేవాలయ ప్రాంగణంలో ఇటువంటి ఉదంతం చోటుచేసుకోవడంపై సర్వత్రా తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సున్నితమైన అంశంపై ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఆదినారాయణరెడ్డి వ్యవహరిస్తున్న తీరును భక్తులు, పట్టణ ప్రజలు తీవ్రంగా తప్పుబడుతున్నారు. ఘటన జరిగిన వెంటనే తన బాధ్యత ఏమీ లేనట్లు, ఇదంతా కేవలం ఆలయ కార్యనిర్వహణాధికారి ఈవో పరిధిలోని అంశమంటూ ఆయన చేతులు దులుపుకునే ప్రయత్నం చేయడం శోచనీయమని విమర్శిస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో ఆలయ ప్రాంగణంలోనే గడిపే చైర్మన్‌కు, అదే ప్రాంగణంలో ఉన్న కళ్యాణమండపంలో ఏం జరుగుతుందో తెలియదనడం విడ్డూరంగా ఉందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసి ఏడాదవుతున్నా... కళ్యాణమండపం నిర్వహణ ఎలా జరుగుతోంది రశీదుల పుస్తకం రసీదు బుక్ ఎవరి వద్ద ఉంటుంది బుకింగ్స్ ఎవరు చేస్తున్నారు అనే కనీస విషయాలు తెలుసుకోకపోవడం ఆయన నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు సామాన్య భక్తులు ఆలయంలోకి వస్తే దీపారాధన చేసుకోవడానికి అనుమతించరని, పరమేశ్వరునికి అభిషేకం చేయడానికి పాలప్యాకెట్లు కూడా లోపలికి తీసుకెళ్లనివ్వకుండా వేధిస్తుంటారని భక్తులు వాపోతున్నారు. నిత్యం భక్తులపై కఠిన ఆంక్షలు విధించే ఆలయ పాలకమండలి, ఏకంగా ఆలయంలోనే పరమత వివాహం జరుగుతున్నా పట్టించుకోకపోవడం వెనుక లోపాయికారీ వ్యవహారం ఏమైనా ఉందా అనే అనుమానాలను వ్యక్తపరుస్తున్నారు. శివాలయం పవిత్రతను కాపాడటంలో పూర్తిగా విఫలమై, పూర్తి



బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన చైర్మన్ ఆదినారాయణరెడ్డి తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. చైర్మన్ పదవికి రాజీనామా చేసిన అనంతరమే, ఈవోపై తదుపరి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ తీవ్ర నిర్లక్ష్య వైఖరిపై సంబంధిత పార్టీ అధిష్టానం కూడా తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు, చైర్మన్ రాజీనామా విషయమై సమాలోచనలు జరుపుతున్నట్లు పట్టణంలో ప్రచారం జరుగుతోంది. దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, ఆలయ పవిత్రతను కాపాడాలని స్థానిక భక్తులు గట్టిగా కోరుతున్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ ఆంధ్ర ప్యారిస్ (తెనాలి)ఆధ్వర్యంలో మోపర్రు ఏఆర్సి హాస్టల్ విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు,పౌష్టికాహారం పంపిణీ

ప్రజాదివాస్
సన్మానాలు సత్కారాలను పురస్కరించుకొని బొకేలు పూలదండలు దృశ్యాలు వాళ్లకు ఖర్చు చేసే నగదు అనాధాశ్రమం లోని పిల్లల శ్రేయస్సు కోరి వారికి కావలసిన మౌలిక వసతులతో పాటు పౌష్టికాహారం అందజేయడం ఆనందదాయకమని తెనాలి వైకుంఠపురం లోని శ్రీ లక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్,ఈదర వెంకట పూర్ణచంద్ పేర్కొన్నారు. గుంటూరు,కృష్ణాజిల్లాల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ సహకారంతో ఈనెల 16వ తేదీన తెనాలి తెనాలి వైకుంఠపురం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేసిన ఈదర వెంకట పూర్ణచంద్ ను సన్మానించేందుకు రోటరీ క్లబ్ ఆఫ్ ఆంధ్ర ప్యారిస్ (తెనాలి) వారి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయగా అందుకు చైర్మన్ పూర్ణచంద్ నిరాకరించి ఆ సన్మానానికి అయ్యే ఖర్చు ఏదో సేవా కార్యక్రమం చేయాలని ఆయన కోరిక తెలిపారు. ఈ క్రమంలో బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం అమృతలూరు మండల పరిధిలోని మోపర్రు గ్రామంలో ఉన్న ఏఆర్సి హాస్టల్ విద్యార్థుల శ్రేయస్సు కోరి రోటరీ క్లబ్ ఆఫ్ ఆంధ్ర ప్యారిస్,ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ,జాస్తి వినోద్ లక్ష్మి,రోటరీ క్లబ్ ఆఫ్ ఆంధ్ర ప్యారిస్ (ప్రెసిడెంట్ ఎలక్ట్)గాజుల విజయసారధిల ఆర్థిక సహకారంతో ఆదివారం విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు,గ్లాసులు,(లడ్లు,శనగలు, బఠానీలు,అరటి పండ్లు, మరమరాలు)పౌష్టికాహారాన్ని ఆశ్రమ నిర్వాహకులు పల్లెకొండ రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా రొటేరియన్,మైనేని రత్న ప్రసాద్ మాట్లాడుతూ తెనాలి,వేమూరు నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో వైకుంటపురం దేవస్థానం చైర్మన్ ఈదర వెంకట పూర్ణచంద్ర పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం వారి సేవలను గుర్తించి,గుర్తించే దేవస్థానం కమిటీ చైర్మన్గా ఎంపిక చేయడం ఆనందదాయకమని, ఈ



క్రమంలో ఆయన సన్మాన కార్యక్రమానికి అయ్యే ఖర్చు సేవా కార్యక్రమాలకు ఉపయోగించాలని అభినందనీయమన్నారు. విద్యార్థులు దాతల అందించే సహాయ సహకారాలు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానానికి ఎదిగి భవిష్యత్తులో మీరు కూడా పేదలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఆంధ్ర పారిస్ సెక్రటరీ యర్రగుంట్ల మహేష్ బాబు, కాట్రగడ్డ శ్రావణ్ కుమార్,అమృతలూరు మాజీ సర్పంచ్,కూచిపూడి సతీష్ కుమార్,కొడాలి నళిని,ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# తంటికొండ వెంకటేశ్వర స్వామి ఆలయానికి మహర్దశ - ఆలయ పునర్నిర్మాణానికి 6 కోట్లు మంజూరు చేసిన టీటీడీ

**- 30 లక్షల విరాళంతో చరిత్ర సృష్టించిన గోకవరం మాజీ ఎంపీపీ డివివి తనయుడు దాసరి సీతారాం - మ్యాచింగ్ గ్రాంట్ కింద భారీ నిధులు**
**- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్రకు విరాళం అందజేత**

ప్రజాదివాస్
గోకవరం మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తంటికొండ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి మహర్దశ పట్టింది. దేవస్థాన పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ కృషితో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారికంగా ఆమోదం తెలిపింది. మ్యాచింగ్ గ్రాంట్ పథకం



కిందపేట ఎస్టేట్ ప్రొప్రైటర్, శ్రీ వేంకటేశ్వర స్వామి గుడి ఫౌండర్ కీర్తి శేషులు దాసరి సీతారామయ్య గ మనవడు .. గోకవరం మండల మాజీ ఎంపీపీ డీవీవీ సూర్యనారాయణ (డబుల్ మీసాలు) తనయుడు దాసరి సీతారామకృష్ణ 30 లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించడంతో, దానికి అనుగుణంగా టీటీడీ 6 కోట్ల రూపాయలను శాంక్షన్ చేసింది. ఆదివారం తిరుమలలో జరిగిన కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, జగ్గంపేట శాసనసభ్యుడు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా సీతారాం విరాళాన్ని టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్రకు అందజేశారు. ఈ సందర్భంగా తంటికొండ దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం తంటికొండ క్షేత్ర అభివృద్ధికి మార్గం సుగమం అయింది. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న పునర్నిర్మాణ కల నెరవేరడంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విరాళం ఇచ్చిన దాత దాసరి సీతారామకృష్ణను, కృషి చేసిన టీటీడీ బోర్డు సభ్యులు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను స్థానికులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తంటికొండ దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి అచ్చన్న దొర, దాత దాసరి సీతారామకృష్ణ తనయుడు దాసరి వెంకట సూర్య తేజ తదితరులు పాల్గొన్నారు.

# చారగుళ్ల గురుప్రసాద్‌కు వాకర్స్ అసోసియేషన్ ఘన సత్కారం

ప్రజాదివాస్
చీరాల ఎన్ ఆర్ .డ పి ఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ సెక్రటరీ చారగుళ్ల గురుప్రసాద్ పుట్టినరోజు వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేరాల శివాలయంలో అన్నదానం కోసం ఒక బస్తా బియ్యాన్ని, చీరాల--పేరాల దీన జన అన్నదాన సేవా సంఘానికి మరో బస్తా బియ్యాన్ని అందజేశారు. అనంతరం సెక్రటరీ చారగుళ్ల గురుప్రసాద్‌ను వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. సభ్యులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు పోలుదాసు రామకృష్ణ, సెక్రటరీ చారగుళ్ల గురుప్రసాద్,



సుధాకరరావు, నారాయణమూర్తి, వలివేటి మురళీకృష్ణ, దేగల తిరుపతిరావు, డి.వి.సురేష్, సుబ్బారావు, కిషోర్, ప్రసాద్, లయన్ మద్దు వెంకట సుబ్బారావు, బాల సుబ్బారావు, తారక రామారావు తదితర వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు కోసం రైతుల ఎదురుచూపులు...

**- పొలాలకు వెళ్లాలంటే ప్రాణాలే పణంగా!**

**- సోమన్‌పల్లి లక్ష్మీపురం గ్రామపొలాల మధ్య రహదారి కరువు**

ప్రజాదివాస్

గోదావరి నది వైపు వెళ్లే మార్గం లేక రైతుల అవస్థలు వర్ణనాతీతం వర్షం పడితే బురదమయం, ఎండలోనూ ప్రయాణం కష్టమే సోమన్‌పల్లి/లక్ష్మీపురం: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులే ప్రధాన ఆధారం. కానీ సోమన్‌పల్లిలక్ష్మీపురం గ్రామాల మధ్య, అలాగే గోదావరి నది వైపు ఉన్న వ్యవసాయ భూములకు వెళ్లేందుకు సరైన రహదారి లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం పొలాలకు వెళ్లే రైతులు, వ్యవసాయ కూలీలు ఈ దారిలో ప్రయాణించాలంటే పడుతున్న కష్టాలు వర్ణనాతీతంగా మారాయి.ప్రస్తుతం ఉన్న దారి రోడ్డుగా కాకుండా పొలాల మధ్య మట్టి బాటగా మాత్రమే కనిపిస్తోంది. వర్షాలు కురిసినప్పుడు ఈ మార్గం మొత్తం బురదమయంగా మారి, పెద్ద పెద్ద నీటి గుంతలు ఏర్పడుతున్నాయి. ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రాలు వెళ్లడం కూడా కష్టంగా మారుతోంది. ద్విచక్ర వాహనాలపై వెళ్లే రైతులు జారిపడే పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. పంట పండించడానికి వెళు_న్న రైతుకు... దారి మాత్రం లేదు! రైతు ఉదయం లేచి పొలానికి వెళ్లడం నుంచి పంటను ఇంటికి తీసుకురావడం వరకు ప్రతి దశలో ఈ రహదారిపైనే ఆధారపడాల్సి ఉంటుంది. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు పొలాలకు తీసుకెళ్లడం, పంట కోత సమయంలో వ్యవసాయ యంత్రాలను తీసుకురావడం, పండిన పంటను మార్కెట్‌కు తరలించడం వంటి పనులకు రహదారి అత్యంత అవసరం. కానీ సోమన్‌పల్లిలక్ష్మీపురం మధ్య ఉన్న ఈ మార్గం పరిస్థితి దారుణంగా ఉండటంతో రైతుల వ్యవసాయ ఖర్చులతో పాటు శ్రమ, సమయం కూడా పెరుగుతున్నాయి.వర్షం వస్తే పరిస్థితి మరింత దారుణం చిత్రంలో కనిపిస్తున్న విధంగా మార్గం మధ్యలో నీరు నిలిచి, మట్టి మొత్తం బురదగా మారుతోంది. రోడ్డు పక్కన పెరిగిన చెట్లు, పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలు ప్రయాణానికి మరింత ఆటంకంగా మారుతున్నాయి. వర్షాకాలంలో ఈ మార్గం గుండా వెళ్లడం రైతులకు పెద్ద సవాలుగా మారుతోంది. గోదావరి వైపు వెళ్లే రైతులకు మరింత ఇబ్బంది గోదావరి నది వైపు ఉన్న వ్యవసాయ భూములకు వెళ్లే రైతులకు సరైన రహదారి లేకపోవడం సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. సాగు పనుల కోసం నిత్యం ఈ మార్గాన్ని ఉపయోగించే రైతులు ప్రతి రోజు రాత్రి వేళల్లో అనునిత్యం నీరు పెట్టడానికి ఏదో పనిమీద పొలాలకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు పాముకాటు వల్ల చనిపోయిన సందర్భాలు చాలా ఉన్నాయి అర్ధరాత్రి అపరాత్రి అనకుండా వెళ్లాలి కాబట్టి రైతులకు కష్టాలను తీర్చే ప్రభుత్వంగా పేరు ఉన్న ప్రజా ప్రభుత్వం రోడ్డు నిర్మించి మా మారుమూల గ్రామాలను ఆదుకోవాలని ఒకవైపు విద్యుత్ సౌకర్యాలు, మరోవైపు వ్యవసాయానికి అవసరమైన వనరులు ఉన్నప్పటికీ వాటిని సద్వినియోగం



చేసుకునేందుకు అవసరమైన మౌలిక రహదారి సౌకర్యం లేకపోవడం రైతులకు శాపంగా మారింది.అధికారులు స్పందించాలి - రైతుల డిమాండ్ సోమన్‌పల్లిలక్ష్మీపురం గ్రామపొలాల మధ్య ఉన్న ఈ వ్యవసాయ మార్గాన్ని సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి, అవసరమైన చోట గ్రావెల్/మెటల్ రోడ్డు, డ్రైనేజీ, కల్వర్టులు ఏర్పాటు చేసి శాశ్వత రహదారిగా అభివృద్ధి చేయాలని రైతులు కోరుతున్నారు.కేవలం ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం కాకుండా, రైతులు నిత్యం ఉపయోగించే ఈ మార్గాన్ని అధికారులు స్వయంగా పరిశీలించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు."పొలాలకు వెళ్లే దారి కూడా లేకపోతే రైతు ఎలా బతకాలి?"రైతు దేశానికి అన్నం పెడుతున్నాడని చెప్పడం మాత్రమే కాకుండా, అతని పొలానికి చేరుకునే కనీస రహదారి సౌకర్యం కల్పించడం కూడా ప్రభుత్వ బాధ్యతే అని స్థానికులు అంటున్నారు.సోమన్‌పల్లిలక్ష్మీపురం మధ్య, గోదావరి వైపు ఉన్న వ్యవసాయ భూములకు వెళ్లే రహదారి సమస్యపై అధికారులు తక్షణమే దృష్టి సారించి, రైతుల కష్టాలకు ముగింపు పలకాలని ప్రజలు కోరుతున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్ఆర్ సీపీ శ్రేణులు సమర సన్నద్ధం కావాలి

**- నందిగామ మండల ఏటి పట్టు గ్రామాల ఎన్నికల సన్నాహక సమావేశంలో తన్నీరు నాగేశ్వరరావు పిలుపు**

ప్రజాదివాస్



నందిగామ మండల ఏటి పట్టు గ్రామాల ఎన్నికల సన్నాహక సమావేశంలో తన్నీరు నాగేశ్వరరావు పిలుపు నాయకుడైనా కార్యకర్త అయిన ప్రజల కోసం క్షేత్రస్థాయిలో పనిచేయాలి స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్ఆర్ సీపీ శ్రేణులు సమర సన్నద్ధం కావాలి ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు కార్యకర్త కృషి చేయాలి త్వరలో ప్రతి గ్రామంలో వైఎస్ఆర్ సీపీ సభ్యత్వ కార్డుల పంపిణీ పండగ వాతావరణంలో కార్యక్రమాలు నిర్వహించాలి నందిగామ మండలంలోని ఏటి పట్టు గ్రామాల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం మాగల్లు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు రేఖ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు కొమ్మినేని రవిశంకర్ జడ్పీటీసీ సభ్యులు గాదెల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి పార్టీ కార్యకలాపాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత నాయకులు కార్యకర్తలపై ఉందన్నారు ప్రతి నాయకుడు కార్యకర్తలా పనిచేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి నిరంతరం ప్రజలతో కలిసి పనిచేయాలని పేర్కొన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల వారీగా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని నాయకులు కార్యకర్తలకు అండగా నిలవాలని సూచించారు ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగిస్తూ క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేయాలని అన్నారు గత వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు అదేవిధంగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు తీరుపై ప్రజల్లో చర్చించాలని పేర్కొన్నారు కులం మతం ప్రాంతం పార్టీ అనే తేడాలు లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని అన్నారు ప్రజల సంక్షేమం కోసం గతంలో చేపట్టిన కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లేలా పార్టీ శ్రేణులు పనిచేయాలని సూచించారు త్వరలో ప్రతి గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ సమావేశంలో పది గ్రామాలలో వివిధ హోదాలో ఉన్న వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# 8వ కాలనీ లోని 17వ డివిజన్‌లో వినాయక మండపాలను సందర్శించిన రామగుండం మేయర్

ప్రజాదివాస్



రామగుండం: వినాయక చవితి పర్వదినాలను పురస్కరించుకుని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను రామగుండం మేయర్ మహంకాళి స్వామి సందర్శించారు.ఈ సందర్భంగా మేయర్ మండపాల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని, వినాయకుడి ఆశీస్సులు పొందారు. మండపాల నిర్వాహకులతో మాట్లాడి ఉత్సవాల నిర్వహణ, భక్తులకు అవసరమైన సౌకర్యాలు, పారిశుద్ధ్యం తదితర అంశాలను తెలుసుకున్నారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ కార్పొరేటర్ అనుము స్వరూప రాములు, బీసీ సెల్ అధ్యక్షులు మెరుగు రాజేశం, సీనియర్ నాయకులు ఐరెడ్డి సంపత్ రెడ్డి, జక్కుల దామోదర్ రావు, కొంగర రవీందర్, తోకల సమ్మయ్య, హైట్ల శ్రీనివాస్, మైనార్టీ సెల్ పాషా, కొయ్యల వంశీ, ఎవర్ గ్రీన్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ జిరాత్ నగర్ లో ఎస్ ఎస్ కె జిరాత్ నగర్ హనుమాన్ టెంపుల్ లో అన్నదాన ప్రసాదం

**-ఆర్మూర్ ఎస్ ఎస్ కే సమాజ్ అధ్యక్షుడు గటడి ఆనంద్ సీనియర్ (న్యాయవాది)**



ప్రజాదివాస్

ఈరోజు క్షత్రియ హనుమాన్ గుజరాత్ నగర్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించి భగవంతుని ఆశీస్సులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎస్ ఎస్ కె సమాజ్ అధ్యక్షుడు గటడి ఆనంద్ సీనియర్ (న్యాయవాది) పాల్గొన్నారు. మమ్మిడి శ్రీనివాస్, మామిడి లక్ష్మీనారాయణ, గటడి సత్యనారాయణ, దొండి దత్తాద్రి, దొండి అనిల్ కుమార్, ఖందేష్ ప్రవీణ్, తదితరులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ చేనేత సహకార సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులకు అభినందనలు

ప్రజాదివాస్



ఆర్మూర్ చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి సంఘం నూతన అధ్యక్షుడిగా చెన్న రవికుమార్, ఉపాధ్యక్షుడిగా బెంకి గంగామోహన్, బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆర్మూర్ మండల గౌడ సంఘం అధ్యక్షుడు మందాపురం దశ గౌడ్, 6వ వార్డు కౌన్సిలర్, కోటర్మూర్ వీడీసీ మాజీ అధ్యక్షుడు శేర్ల గంగాధర్ గౌడ్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా చెన్న రవికుమార్, బెంకి గంగామోహన్లు దశ గౌడ్, గంగాధర్ గౌడ్లను ఆర్మూర్లో తయారైన చేనేత శాలువాలతో ఘనంగా సన్మానించారు. చేనేత కార్మికులకు నిరంతరం పని కల్పిస్తూ, ప్రభుత్వ పథకాలు నేతన్నలకు అందేలా కృషి చేసి, ఉత్పత్తిని పెంచి సహకార సంఘాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్లాలని వారు ఆకాంక్షించారు.

# 38 సార్లు రక్తదానం.. హెడ్ కానిస్టేబుల్‌కు అవార్డు

**- సేవాభావాన్ని గుర్తించి 'బెస్ట్ సోషల్ సర్వీస్ ఎక్సలెన్స్ అవార్డు2026' ప్రదానం**



ప్రజాదివాస్

విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూనే ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేస్తూ సేవాభావాన్ని చాటుతున్న వరంగల్ కమిషనరేట్ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి.జయరాజుకు 'బెస్ట్ సోషల్ సర్వీస్ ఎక్సలెన్స్ అవార్డు2026' లభించింది. ఇప్పటివరకు దాదాపు 38 సార్లు రక్తదానం చేసిన ఆయన సేవలను గుర్తిస్తూ 'భారత్ రక్తదాన్ సేవా మిషన్ అసోసియేషన్' ఈ పురస్కారాన్ని అందజేసింది. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని పి.ఎస్. ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు జయరాజుకు అవార్డును ప్రదానం చేశారు. పోలీసు విధులతో పాటు అవసరమైన సమయంలో రక్తదానం చేస్తూ సామాజిక సేవలో భాగస్వామ్యమవుతున్న ఆయన సేవలను ఈ సందర్భంగా ప్రతినిధులు అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కురుమేటి నవీన్, ఉపాధ్యక్షుడు అన్నెపోంగు బాబు, ప్రధాన కార్యదర్శి వేగురు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# మద్నూర్ విద్యార్థి సాయి తేజకు ఎంబీబీఎస్ సీటు..

ప్రజాదివాస్



కామారెడ్డి జిల్లా ఉమ్మడి మద్నూర్ మండల కేంద్రానికి చెందిన సాయి తేజ ఎంబీబీఎస్ సీటు సాధించి ప్రతిభ చాటాడు. మద్నూర్ గ్రామానికి చెందిన సంతోష్‌మేఘన దంపతుల కుమారుడు సాయి తేజ వైద్య విద్య ప్రవేశ పరీక్షలో తెలంగాణ రాష్ట్రస్థాయిలో 866వ ర్యాంకు సాధించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అలాగే అంతర్జాతీయ బోర్డు ప్రకటించిన ఫలితాల్లో 67,146వ ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నారు.సాయి తేజకు వరంగల్‌లోని మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ అడ్మిషన్ లభించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విద్యార్థి చిన్ననాటి నుంచి చదువులో ప్రతిభ కనబరుస్తూ ఈ ఘనత సాధించడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సాయి తేజను నాందేవ్ మేస్త్రి, రచ్చ కుశాల్, శ్రీధర్ సుంకి, సంతోష్ అంబటివార్, పెంటేష్ రచ్చావార్, నాగేష్ గోండ, నాగేష్ రక్షావార్, నాగేష్ పుత్తూరువార్, శంకరువార్, యాదవ్‌రావు మేస్త్రి తదితరులు సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో వైద్య రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బయ్యగోని కుమారస్వామి

ప్రజాదివాస్

డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పీఏసీఎస్ చైర్మన్ బయ్యగోని కుమారస్వామి హసన్‌పర్తి మండల కాంగ్రెస్ ముఖ్య సమావేశం హసన్‌పర్తి మండలం మల్లారెడ్డి పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా నూతనంగా నియమితులైన బయ్యగోని కుమారస్వామి ఆదివారం హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కుమారస్వామికి ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. సహకార



సంఘం ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.ఈ భేటీ అనంతరం ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి సమక్షంలో హసన్‌పర్తి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో మండలంలో పార్టీ బలోపేతం, రాబోయే రాజకీయ కార్యాచరణ మరియు ప్రభుత్వ పాలనను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని డీసీసీ అధ్యక్షుడు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నూతన పీఏసీఎస్ చైర్మన్ బయ్యగోని కుమారస్వామితో పాటు హసన్‌పర్తి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పిడుగు పడటంతో రెండు సెల్‌ఫోన్లు బ్లాస్ట్..



ప్రజాదివాస్

కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలోని పొప్పాజీవాడి గ్రామ శివారులో పత్తి పొలాల వద్ద ఆదివారం పిడుగు పడింది. ఈ ఘటనలో పొలాల వద్ద ఉన్న ఇద్దరి సెల్‌ఫోన్లు బ్లాస్ట్ అయినట్లు సమాచారం.బూరుగుల్ గ్రామానికి చెందిన గయని శంకర్ (40), పొప్పాజీవాడి గ్రామానికి చెందిన సూర్యకాంతం (40) పత్తి పొలాల వద్ద ఉండగా పిడుగు పడినట్లు తెలిసింది. పిడుగు ప్రభావంతో వారి వద్ద ఉన్న రెండు సెల్‌ఫోన్లు డాటా ఆన్ ఉండటం వలన దెబ్బతిన్నాయి. అయితే ఇద్దరి పరిస్థితి ప్రస్తుతం సాధారణంగానే ఉన్నట్లు సమాచారం. పిడుగులు పడే సమయంలో రైతులు స్మార్ట్ ఫోన్లు డాటా ఆఫ్ చేసుకోవాలని సూచించారు. అలాగే రైతులు, ప్రజలు చెట్ల కింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సేవా సంస్థ 72 వ వారానికి చేరుకుంది

- జర్నలిస్ట్ కాలని, ఆర్మూర్,
- అధ్యక్షులు సుంకె శ్రీనివాస్
- స్వచ్ఛ భారత్ సేవలు అభినందనీయం

ప్రజాదివాస్

ఆర్మూర్ పట్టణంలో పలు ఆలయాలు పాఠశాలల్లో నిర్విరామంగా కొనసాగిస్తున్న స్వచ్ఛ కార్యక్రమాలు అభినంద నీ యమని ఆర్మూర్ సర్వసమాజ్ అధ్యక్షులు కొట్టాల సుమన్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని గూండ్ల చెరువు హనుమాన్ ఆలయం, శని దేవాలయం ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా స్వచ్ఛ కార్యక్రమలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నటి రూ.ఇటువంటి సేవలు మరింతగా విస్తరించాలన్నారు. ఈ సందర్భంగా ఆలయం ఆవరణలో పిచ్చిమొక్కలు, చెత్తచెదారాన్ని తొలగించారు. ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకె శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఒక గంట అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం 72వ వారానికి చేరుకుందన్నారు. ఇందులో భాగంగా ఎంతో పురాతనమైన హనుమాన్ ఆలయం, శని దేవాలయం ఆవరణలో స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించి ఆలయ ఆవరణ మత్తం శుభ్రం చేశామన్నారు. ఇదే విధంగా ప్రతి వారం ఇటువంటి స్వచ్ఛ కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సద్గురు మహరాజ్ సుకునంద్, ఆలయ అభివృద్ధి



కమిటీ సభ్యులు బంజ రవి, రాజేష్కన్న, స్వచ్ఛంద సంస్థ సభ్యులు సుంకె నిశాంత్, బొగడమీది ప్రశాంత్, వేద జీడి రాజ్ కుమార్, బాశెట్టి గంగారాం, రిపోర్టర్ రమేష్, మహేష్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారూ.స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు సుంకె శ్రీనివాస్ తెలిపారు.

# 8వ కాలనీ 17వ డివిజన్‌లొ కొనసాగుతున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం



ప్రజాదివాస్

రామగుండం మండల్ 8వ కాలనీ 17వ డివిజన్ పరిధిలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. గౌరవ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారి ఆదేశాల మేరకు, గౌరవ మేయర్ మహంకాళి స్వామి గారి సహకారంతో డివిజన్ కార్యాలయం నెం-2-2619 క్వార్టర్ వద్ద మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నారు.ఈ సందర్భంగా అర్హులైన మహిళలు ఆధార్ కార్డు, వైట్ రేషన్ కార్డు తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ వాడాల సాహిత్య ప్రశాంత్, బీసీ సెల్ టౌన్ అధ్యక్షులు మెరుగు రాజేశం, మైనార్టీ సెల్ పాషా, యూత్ అధ్యక్షులు సందవేణి గణేష్, కొయ్యల వంశీ కుర్ర జంపాలు, బచ్చల రవి, ఎన్. రాజమౌళి, సురేష్, వెంకటేష్ లేగల వెంకటి, సరిత, ఆర్.పీ. నాగమణి, అనురత్న తదితరులు పాల్గొన్నారు.మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు 17వ డివిజన్ కార్పొరేటర్ అనుము స్వరూప రాములు తెలిపారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన ముస్తఫా కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో బిసి టౌన్ ప్రెసిడెంట్ మెరుగు రాజేశం, పాషా, సంధ్య వేణి గణేష్ యూత్ సభ్యులు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలిపినారు

# నడికూడ మండలం వరికోల్ గ్రామంలో కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు



ప్రజాదివాస్

నడికూడ మండలం వరికోల్ గ్రామానికి చెందిన దాదాపు 50 మంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో వారు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు వారు తెలిపారు. ముఖ్యంగా మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత వంటి కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయని వారు పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, అర్హ కుటుంబాలకు ఉచిత విద్యుత్ వంటి కార్యక్రమాలు ప్రజల్లో చర్చకు దారితీశాయని తెలిపారు. రైతులకు పెట్టుబడి సాయం అందించడం, పేదలకు ఇళ్ల నిర్మాణానికి సహాయం చేయడం వంటి కార్యక్రమాలు తమను ఆకర్షించాయని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన వారిని సాదరంగా ఆహ్వానించారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు.

# ఘనంగా కుంకుమ పూజలు..

ప్రజాదివాస్

కామారెడ్డి పట్టణంలోని తక్కడుబట్ల విద్యానగర్ కాలనీలో ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 28వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం కుంకుమ పూజ కార్యక్రమాన్ని ఘనంగా



నిర్వహించారు. గణేష్ మండపం వద్ద అర్చకులు శరత్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుంచి సుమారు 100 మంది మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు శరత్ శర్మ మాట్లాడుతూ కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలకు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలగాలని, వారు కోరుకున్న కోరికలు నెరవేరాలని ఆకాంక్షించారు.ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా వినాయక చవితి ఉత్సవాలను ఐకమత్యంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా కుంకుమ పూజ రోజున పలహారం పంపిణీ, మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, రాత్రి అన్నప్రసాద వితరణ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ప్రభాకర్ యాదవ్, పాత సుదర్శన్, విగ్రహ దాత పాత అంజయ్యలక్ష్మి దంపతులు, అన్నదాత నంగునూరి నీరజశేఖర్ దంపతులతో పాటు పాత అంజయ్య, గజవాడ రవి, నంగునూరు శేఖర్, శశిరేఖ, సునీత, అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# 8వ వార్డులో నిరుపేద కుటుంబాలకు దుప్పట్ల పంపిణీ..

ప్రజాదివాస్

నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ దోమకొండ గడీకోట ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం దోమకొండ మండల కేంద్రంలోని 8వ వార్డులో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు దుప్పట్లను పంపిణీ చేశారు.8వ వార్డు బొబ్బసాని రమ్య సుధాకర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకుడు బాబ్జి మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి వార్డులో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలను గుర్తించి దుప్పట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అవసరంలో ఉన్న వారికి తమవంతు సహాయం అందించడమే ట్రస్ట్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బొబ్బసాని శంకర్, మర్రి రాములు, లింగవ, కాలనీవాసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ నగర్‌లో భక్తిశ్రద్ధలతో అన్నప్రసాద వితరణ..

**-ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం నిర్వహించాలి: డీఎస్పీ ఎస్. మధుసూదన్**

ప్రజాదివాస్

కామారెడ్డి పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూదన్, రూరల్ సీఐ శ్రీధర్, దేవునిపల్లి ఎస్‌హెచ్‌ఓ రంజిత్ హాజరై గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మధుసూదన్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులతో మాట్లాడి నిమజ్జన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. నిబంధనల ప్రకారం డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని, సంప్రదాయ డప్పులు, వాయిద్యాలతోనే నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని స్పష్టం చేశారు. పోలీసుల సూచనలను పాటిస్తూ భక్తి, బాధ్యత, భద్రతతో నిమజ్జనం నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. వారం రోజుల్లోనే చోరీ కేసు ఛేదింపుహనుమాన్ నగర్ కాలనీలో గతంలో జరిగిన చోరీ కేసులో నాలుగు తులాల బంగారం, పది తులాల వెండి చోరీకి గురయ్యాయి. ఈ ఘటనపై దేవునిపల్లి పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నిందితులను గుర్తించి వారం రోజుల్లోనే కేసును ఛేదించారు. చోరీకి గురైన బంగారం, వెండిని రికవరీ చేసి బాధితులకు అప్పగించారు. చోరీ కేసును త్వరితగతిన ఛేదించి తమకు న్యాయం చేసిన పోలీసులకు హనుమాన్ నగర్ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్పీ ఎం. రాజేష్



చంద్ర ఐపీఎస్‌తో పాటు డీఎస్పీ మధుసూదన్, సీఐ శ్రీధర్, ఎస్‌హెచ్‌ఓ రంజిత్‌లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పోలీసు అధికారులను ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో పోలీసులకు తమ పూర్తి సహకారం అందిస్తామని కాలనీవాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బొట్టు శీను, శంకర్, లక్ష్మారెడ్డి, గోపాల్‌రావు, సతీష్‌రెడ్డి, నారాయణరావు, నాగరాజు, సుదర్శన్, గంగాధర్ నాయక్, చిన్న శంకరప్ప, రాజమౌళి, గంగాధర్, సీతారాములు, రామకృష్ణయ్య తదితరులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# 14 ఏళ్లుగా నిరుపయోగంగా ఖిలా వరంగల్ మ్యూజియం

**- రూ.3.75 కోట్లతో నిర్మాణం.. సామగ్రి కోసం మరో రూ.2 కోట్లు..**

**- నిధులపై సమగ్ర విచారణకు డిమాండ్**

ప్రజాదివాస్



చారిత్రక ఖిలా వరంగల్ కోటలో రూ.3.75 కోట్లతో నిర్మించిన మ్యూజియం 14 ఏళ్లుగా పర్యాటకులకు అందుబాటులోకి రాకపోవడంపై బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు కనుకుంట్ల రంజిత్ కుమార్ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. కోట్లాది రూపాయలతో నిర్మించిన మ్యూజియాన్ని ఇకనైనా ప్రారంభించి పర్యాటకులకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. మ్యూజియం సామగ్రి తరలింపు కోసం మరో రూ.2 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఆ నిధుల వినియోగం, మ్యూజియం ఇంతకాలం ప్రారంభానికి నోచుకోకపోవడానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు. మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. వరంగల్ జిల్లా నూతన కలెక్టర్ కార్యాలయ ప్రారంభంతో పాటు ఖిలా వరంగల్ మ్యూజియాన్ని కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించి పర్యాటకులకు అందుబాటులోకి తేవాలని రంజిత్ కుమార్ కోరారు. ఈ మేరకు వరంగల్ జిల్లా బీజేపీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

# ఓబీసీ జాతీయ సదస్సుకు జిల్లా బీసీ నాయకులు..

(నమస్తే ఇందూర్) కామారెడ్డి సెప్టెంబర్ 20: దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జనగణనలో కులగణనను కూడా చేర్చాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజా హోటల్‌లో నిర్వహించిన జాతీయ ఓబీసీ సదస్సుకు కామారెడ్డి జిల్లాకు చెందిన బీసీ నాయకులు హాజరయ్యారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన న్యాయమైన వాటా కల్పించేందుకు కులగణన చేపట్టాలని సదస్సులో నాయకులు డిమాండ్ చేశారు. అగ్రవర్ణాలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కింద 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర ప్రభుత్వం, దేశ జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తోందని నాయకులు ఆరోపించారు. బీసీల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో లక్ష మందితో భారీ నిరసన కార్యక్రమం చేపట్టాలని జాతీయ సదస్సులో తీర్మానించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సాప శివరాములు, ప్రధాన కార్యదర్శి కుంబాల లక్ష్మణ్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు బాజ లలిత, విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్. దయాకర్, నాగమణి, లింగం గౌడ్, రమ్య, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు. సదస్సుకు ముఖ్య అతిథులుగా బీసీ



సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వి. హన్మంత్ రావు, ఎంపీ సురేష్ శెట్కార్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్, జాతీయ అధ్యక్షులు బబన్ రావ్ తైవాడే, వివిధ రాష్ట్రాల బీసీ సంఘాల అధ్యక్షులు, నాయకులు తదితరులు హాజరయ్యారు.

# చిన్నారుల భారీ ఊరేగింపుతో గణనాథుడికి ఘన వీడ్కోలు



ప్రజాదివాస్

నందిగామ పట్టణంలోని రెండో వార్డులో శ్రీ గణేష్ ఐకాన్ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు చిన్నారులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీ ఊరేగింపు భక్తి మేళతాళాలు డప్పుల నడుమ ఉత్సాహంగా సాగింది చిన్నారులు నిర్వహించిన వివిధ కార్యక్రమాలు స్థానికులను విశేషంగా ఆకట్టుకున్నాయి కమిటీగా ఏర్పడిన యువత సభ్యులు పూజా కార్యక్రమాలతో పాటు పలు భక్తి కార్యక్రమాలను నిర్వహిస్తూ వేడుకలను విజయవంతం చేశారు చిన్నారులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో రెండో వార్డులో పండుగ వాతావరణం నెలకొంది. లడ్డూ వేలంలో రూ.5,500వినాయకుడి లడ్డూ వేలం కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు ఈ వేలంలో తమ్మవరపు మల్లికార్జునరావు కళావతి దంపతులు రూ.5,500కు లడ్డూను దక్కించుకున్నారు కార్యక్రమంలో యువకులు చిన్నారులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# వృద్ధులకు గడి ట్రస్ట్ ఉచిత వైద్య సేవలు..

**-ఎనిమిదేళ్లుగా ప్రతి నెలా వైద్య శిబిరాల నిర్వహణ**

ప్రజాదివాస్

వృద్ధుల ఆరోగ్య పరిరక్షణకు దోమకొండ గడి ట్రస్ట్ ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. ఆర్థిక స్థోమత లేక వైద్య సేవలు పొందలేని నిరుపేద, నిస్సహాయ వృద్ధులకు అండగా నిలుస్తూ గత ఎనిమిదేళ్లుగా ప్రతి నెలా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తూ సేవలందిస్తోంది. ఇందులో భాగంగా ఆదివారం దోమకొండలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి 60 ఏళ్లు పైబడిన పలువురు వృద్ధులు హాజరయ్యారు. డాక్టర్ షరీఫ్ పర్యవేక్షణలో నిర్వహించిన శిబిరంలో సుమారు 80 మంది వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వారి ఆరోగ్య



పరిస్థితులను పరిశీలించిన అనంతరం అవసరమైన వారికి వైద్యుల సూచనల మేరకు ఉచితంగా మందులు అందజేశారు. వృద్ధులకు ఆరోగ్య పరిరక్షణ, ఆహార నియమాలు, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాల్సిన ఆవశ్యకతపై వైద్యులు పలు సూచనలు, సలహాలు అందించారు. ఎనిమిదేళ్లుగా నిరంతర సేవలు గడి ట్రస్ట్ మేనేజర్ బాబ్జి మాట్లాడుతూ గ్రామంలోని 60 ఏళ్లు పైబడిన నిరుపేద, నిస్సహాయ వృద్ధులకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఎనిమిదేళ్లుగా ప్రతి నెలా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అపోలో హాస్పిటల్‌కు చెందిన నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందిస్తున్నామని పేర్కొన్నారు. వృద్ధుల ఆరోగ్యానికి భరోసా కల్పించడమే లక్ష్యంగా ఈ సేవా కార్యక్రమాన్ని భవిష్యత్తులోనూ నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడి ట్రస్ట్ ప్రతినిధులు గణేష్ యాదవ్, వినయ్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. వృద్ధులకు అందిస్తున్న ఉచిత వైద్య సేవలను గ్రామస్థులు అభినందించారు.

# అధ్యక్ష పదవి బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాలు విజయవంతం

**- ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వినయ్ కుమార్ రెడ్డి ఘనంగా సన్మానం**

ప్రజాదివాస్



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టి పి సి సి) అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాలు విజయవంతంగా పూర్తయిన సందర్భంగా నార్సింగి లోని వారి నివాసం లో టి పి సి సి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ ని ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తూ, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న అధ్యక్షుల నాయకత్వంలో పార్టీ మరింత ముందుకు వెళుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# అన్న చేతిలో తమ్ముడి హతం

**- గరీబ్‌నగర్‌లో కత్తితో దాడి.. వెల్డింగ్ కార్మికుడి మృతి**

ప్రజాదివాస్

అన్నదమ్ముల మధ్య జరిగిన గొడవ హత్యకు దారితీసింది. తమ్ముడిపై అన్న కత్తితో దాడి చేయడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతిచెందాడు. గీసుగొండ మండలం గరీబ్‌నగర్‌లో శనివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు హత్య కేసు నమోదు చేసి నిందితుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. గరీబ్‌నగర్‌కు చెందిన ఎలుబాక ప్రసాద్ (31) వెల్డింగ్ పని చేస్తూ తల్లితో కలిసి నివసిస్తున్నాడు. అతడి అన్న ఎలుబాక ప్రవీణ్ (32) గొర్రెకుంటలోని కీర్తినగర్‌లో భార్యాపిల్లలతో ఉంటున్నాడు. ప్రవీణ్ అప్పుడప్పుడు గరీబ్‌నగర్‌కు వచ్చి ప్రసాద్‌తో గొడవపడేవాడు. ఈ క్రమంలో సెప్టెంబర్ 19 రాత్రి ప్రసాద్ ఇంటి వద్దకు వచ్చిన ప్రవీణ్ అతడితో గొడవపడి కత్తితో వీపు, ఎడమ ఛాతి, ఎడమ భుజంపై పొడిచాడు. తీవ్ర గాయాలతో ప్రసాద్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. క్లూస్ బృందం ఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించింది. పరారీలో ఉన్న నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు గీసుగొండ ఇన్‌స్పెక్టర్ డి.విశ్వేశ్వర్ తెలిపారు. నిందితుడిని త్వరలో అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుస్తామని వెల్లడించారు.

